జాతీయ దినపత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక : 188 | మంగళవారం | 28-7-2026



విలేకరులు కావలెను
జాతీయ దిన పత్రిక తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
Contacts
తెలంగాణ
94911 34365
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.



PUBLISHED FROM : HYDERABAD,KARIMNAGAR, WARANGAL, NALGONDA, KHAMMAM, MAHABOOBNAGAR, NIZAMABAD

వెల: రూ.5/- పేజీలు: 08


## పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..

**యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్!**

- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి
- అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు
- మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి



2లో

- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

## ఏపీ డీఎస్సీపై కేంద్రం స్పందన

- పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలో నియామకాలు చేపట్టాలని రాష్ట్రాలకు సూచన
- లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు మిథున్‌రెడ్డి, తనూజారాణి ప్రశ్నలకు కేంద్రం జవాబు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో ప్రశ్నాపత్ర భద్రత, నియామక విధానం, క్రీడాకోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర

2లో



# కాళేశ్వరంపై ఉద్దేశపూర్వక రాజకీయాలు



- నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నారైతులకు అందించడం లేదు
- కాళేశ్వరంపై ఇచ్చింది ఎన్‌డీఏ రిపోర్ట్ అంటూ ఎద్దేవా

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద తగిన నీటి

2లో

## పొగాకు రైతుల పేరుతో హడావుడి సమీక్ష

- వైఎస్ జగన్ ప్రకటనతో ప్రభుత్వంలో కదలిక
- ధరల స్థిరీకరణ, రైతుకు మద్దతు ధరపై చర్చ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులను ఆదుకుంటాయని వెల్లడి



అమరావతి: పొగాకు రైతుల సమస్యలపై ఇన్నాళ్లు స్పందించని రాష్ట్ర ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రైతులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్న తర్వాత ప్రభుత్వంలో ఒక్కసారిగా కదలిక వచ్చింది. రైతులకు అండగా ఉంటానని, పది రోజుల్లో


2లో

## ఎల్‌నినోపై రైతులకు అవగాహన పెంచాలి

- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- ప్రాంతాల వారీగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం
- పంటల బీమా కార్యాచరణ ప్రణాళికను సమర్థంగా అమలు చేయాలి
- విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- 1న భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు
- సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆదేశం

అమరావతి: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖలపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. ఈ ఏడాది పొడవునా ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనాలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికే చేపట్టిన

2లో





## సమన్వయం లేదు.. కలహాలు పెరిగాయి

- ప్రభుత్వం, పార్టీ మధ్య కలహాలు పెరిగినట్లు నివేదికలొచ్చాయి..
- ఎమ్మెల్యేలపై వారికి దృష్టి లేదు
- సమన్వయం చేసుకోకుంటే మేమే రంగంలోకి దిగుతాం..
- పార్టీలో సమన్వయ లోపాలను సరిదిద్దేలా చర్యలకు మీనాక్షికి ఆదేశం
- రేపు ఢిల్లీలో పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం
- సీఎం, పీసీసీ చీఫ్, ఇన్‌చార్జ్‌ల భేటీలో కాంగ్రెస్ అధిష్టానం హెచ్చరికలు

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- హైకోర్టు సంచలన నిర్ణయం..
- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి



2లో



## లోక్‌సభలో పేపర్‌లీకేజీల బిల్లు

- లీకేజీ వ్యక్తిగత నేరగాళ్లకు గరిష్టంగా పదేళ్ల జైలు, రూ. 50 లక్షల జరిమానా
- వ్యవస్థీకృత నేరగాళ్లకు గరిష్టంగా ఏడేళ్ల జైలు, రూ. 10 కోట్ల జరిమానా
- అన్ని రాష్ట్రాలు, యూటీల్లో లీకేజీ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు
- విపక్షాల నిరసనల మధ్యే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక నీట్ వంటి కీలక పోటీపరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలతో ఉద్యమించిన విద్యార్థిలోకాన్ని శాంతింపజేసేందుకు, లీకేజీ నేరగాళ్ల వెన్నులో వణుకుపుట్టేలా అత్యంత

## కుర్రారం చెరువును కాళేశ్వరం నీటితో నింపాలి

**ఇరిగేషన్ డిఈకి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ భాస్కర్**



**తొలివెలుగు, రాజాపేట:** మండలంలోని కుర్రారం చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి, కాళేశ్వరం నీటితో నింపాలని సర్పంచ్ బొడ్డు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామస్థులతో కలసి ఇరిగేషన్ డీఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మండలంలోనే అతిపెద్దదైన కుర్రారం చెరువును ప్యాకేజీ-15 కాలువ ద్వారా కాళేశ్వరం నీటితో నింపాలని కోరారు. నీటిని విడుదల చేస్తే ఈ ప్రాంత రైతులకు కరువు నుంచి ఊరట లభిస్తుందన్నారు. కట్ట బలహీనపడిన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు పాండవుల బసవయ్య గౌడ్, పాకాల క్రిస్టఫర్, ఎర్రగుంట ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీగిరి ఆలయంలో వైభవంగా ఆషాడ మాస ఉత్సవాలు

**శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం**

**భక్తిశ్రద్ధలతో రథ ప్రదక్షిణ, గోరింటాకు వేడుకలు**



**తొలివెలుగు, రాజాపేట:** మండల పరిధిలోని రేణిగుంట రెవెన్యూ పరిధిలో ఉన్న శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం ఆషాడ మాస ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సిద్దిపేటకు చెందిన యోగ లింగేశ్వర స్వామి వైశ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ప్రత్యేకంగా గోరింటాకు ఉత్సవాన్ని నిర్వహించి, సభ్యులు ఆటపాటలతో ఆనందోత్సాహాల నడుమ గడిపారు. స్వామివారి రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయిస్తూ నామస్మరణ చేశారు. అనంతరం భక్తులకు సామూహిక భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో విశేష సేవలు అందించిన దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి ప్రకాశం, కాచం కాశీనాథ్, దొడ్డ లచ్చన్న, కొత్త శ్రీనివాస్, కాపర్తి నరేష్, నాయకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధ వీరుల త్యాగం చిరస్మరణీయం

**దేశ్‌ముఖి ఆర్మీ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'కార్గిల్ విజయ్ దివాస్'**

**అమరవీరులకు నివాళులర్పించిన డైరెక్టర్, విద్యార్థినులు**



**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** భారతదేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలు చిరస్మరణీయమని సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాల డైరెక్టర్ కల్నల్ రాజా దత్త పేర్కొన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో సోమవారం 27వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధ వీరుల చిత్రపటానికి విద్యార్థినులు, అధ్యాపకులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కల్నల్ రాజా దత్త మాట్లాడుతూ... దేశ రక్షణే ధ్యేయంగా పోరాడి వీరమరణం పొందిన అమరజవాన్ల సేవలను కొనియాడారు. సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిన వీరుల త్యాగనిరతి ప్రతిఒక్కరిలో దేశభక్తిని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ రూప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పవని తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ఎంసీపీఐ యూత్ వినతి**

**మాధవరెడ్డి చౌరస్తా వద్ద పెరుగుతున్న ప్రమాదాలు**

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** పురపాలక పరిధిలోని 13వ వార్డు మాధవరెడ్డి చౌరస్తా వద్ద వీధిదీపాలు వెలిగించి, మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ యూత్ సభ్యులు కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజన్ రెడ్డికి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అప్పం హరీష్ మాట్లాడుతూ... నిత్యం రద్దీగా ఉండే మాధవరెడ్డి చౌరస్తా వద్ద వీధిదీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో తీవ్ర చీకటి నెలకొని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైన్స్ వైపు నుంచి వచ్చే వాహనదారులు విపరీతమైన వేగంతో వస్తుండటంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, దీనిని నివారించేందుకు మూలమలుపుల వద్ద తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంసీపీఐ యూత్ ప్రధాన కార్యదర్శి వంగూరి సురేష్, కోశాధికారి ఇంజమూరి సాయినాథ్, సభ్యులు భానుచారి, అరుణ్, అల్తాఫ్ తదితరులు ఉన్నారు.



## నీట్ విద్యార్థులపై లాఠీఛార్జికి నిరసనగా యాదగిరిగుట్టలో కాగడాల ర్యాలీ

**కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలకు బాధ్యత వహించాలి**

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డిమాండ్**



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జీని నిరసిస్తూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో భారీ కాగడాలు, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ద్వారం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీదుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ?ఈ సందర్భంగా విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న వైఫల్యాలకు కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై లాఠీలు ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నమిల మహేందర్ గౌడ్, ఇంజ నరేష్, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, బుడిగ పెంటయ్య గౌడ్, రమేష్, రాంజీ నాయక్, మేడిశెట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న బొందుగుల సర్పంచ్

**రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి... నిరుపేద కుటుంబానికి అండ**

**సొంత ఖర్చులతో పోస్టుమార్టం, అంబులెన్స్ ఏర్పాట్లు**



**తొలివెలుగు, రాజాపేట:** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి బొందుగుల గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రాజపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన ముక్క బిక్షపతి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందుల వల్ల మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, 10వ వార్డు సభ్యుడు ముక్క శ్రీధర్‌తో కలిసి తక్షణమే స్పందించారు. పోలీసు, ఆసుపత్రి అధికారులతో మాట్లాడి దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియ పూర్తి చేయించారు. అనంతరం వరంగల్ నుంచి బొందుగుల వరకు అంబులెన్స్ ఖర్చులతో పాటు ఇతర వ్యయాన్ని తమ సొంత నిధుల నుంచి భరించి, మృతదేహాన్ని సోమవారం కుటుంబసభ్యులకు అప్పగించారు. కష్టసమయంలో బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుడి చొరవను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## నిధులు ఇస్తే గ్రామాల అభివృద్ధి చేసి చూపిస్తాం!



**ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌ను తక్షణమే రద్దు చేయాలి**

**సర్పంచుల చైతన్య సదస్సులో పంచాయతీరాజ్ చాంబర్ డిమాండ్**

**గ్రామాభివృద్ధికి అడ్డుపడుతున్న ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయాలి: చింపుల సత్యనారాయణ**

**తొలివెలుగు, మహబూబాబాద్:** తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్స్‌లో జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ గునిగంటి కమలాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింపుల సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధిలో సర్పంచుల పాత్రను మరింత బలోపేతం చేయడం, స్థానిక సంస్థల హక్కులను పరిరక్షించడమే సదస్సు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామపంచాయతీలకు తగిన నిధులు విడుదల చేస్తే గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని సర్పంచులు స్పష్టం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారుతున్న ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను రద్దు చేయాలని, గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రతి నెల ఒకరోజు జిల్లా కలెక్టర్లు సర్పంచులతో సమావేశమై గ్రామ సమస్యలను పరిష్కరించాలని, ప్రతి ఆరు నెలలకు ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సర్పంచులతో సమావేశం నిర్వహించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలని సదస్సు తీర్మానించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మందిపల్లి వెంకట్, రాష్ట్ర నాయకులు నరేందర్, శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ గునిగంటి కమలాకర్ గౌడ్, సర్పంచులు పెరుమాండ్ల గుట్టయ్య, ప్రవీణ్ నాయక్, విజేందర్, ఏకాంతం గౌడ్, కొత్త హేమంత్, ఆయూబ్ ఖాన్, కాల్ నాయక్, పృథ్వీరాజ్, పార్వతి, లక్ష్మణ్ నాయక్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోరిపిరాలలో ఉచిత మొబైల్ వైద్య శిబిరం



**- 80 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన బిబీనగర్ ఎయిమ్స్ వైద్యులు**

**- వైద్య బృందాన్ని సత్కరించిన సర్పంచ్ ధనమ్మ**

**తొలివెలుగు, ఆత్మకూరు (ఎం):** మండల పరిధిలోని మోరిపిరాల గ్రామంలో సోమవారం బీబీనగర్ ఎయిమ్స్ కమ్యూనిటీ ఫ్యామిలీ మెడిసిన్ (సీఎఫ్ఎమ్), ఈఎన్‌టీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మొబైల్ వైద్య శిబిరం (ఎంఎంయూ) నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 80 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ వైద్య నిపుణులు ఈఎన్‌టీ పరీక్షలతో పాటు తల, మెడ, నోటి క్యాన్సర్ ప్రాథమిక లక్షణాలపై ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహించారు. పొగాకు, వక్కపలుకుల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ ఇచ్చారు. అంటువ్యాధులు కాని బీపీ, మధుమేహం (షుగర్) వంటి వ్యాధుల నివారణకు పరీక్షలు జరిపారు. తదుపరి మెరుగైన వైద్యం అవసరమైన రోగులను బీబీనగర్ ఎయిమ్స్‌కు రిఫర్ చేశారు. గ్రామీణులకు ఉచితంగా వైద్య సేవలు అందించిన ఎయిమ్స్ వైద్య బృందాన్ని గ్రామ సర్పంచ్ అంబోజు ధనమ్మ శంకరయ్య శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు, రెసిడెంట్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అమరుల యాదిలో 'గీతన్నల చైతన్య యాత్ర'

- ఆగస్టు 2న మానుకోటలో యాత్ర ప్రారంభం
- ఉగ్గంపల్లిలో పోస్టర్ ఆవిష్కరించిన కేజీకేఎస్ నాయకులు

**తొలివెలుగు, చిన్నగూడూరు:** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర' పోస్టర్‌ను మండల పరిధిలోని ఉగ్గంపల్లి గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... ఈ చైతన్య యాత్రను ఆగస్టు 2వ తేదీన మానుకోట (మహబూబాబాద్) జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల హక్కుల పరిరక్షణకు, అమరుల త్యాగాలను స్మరించుకునేందుకు ఈ యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ సలహాదారు భర్తపురం కొమిరెళ్ళి, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు భర్తపురం రమేష్, నాయకులు ముత్యం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్ ముత్యం రంజిత్, బీసు మలేశం, గంగాధరీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడిగా బత్యం రమేష్

- చిన్నగూడూరు అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక
- సర్పంచుల హక్కుల సాధనకు పోరాడుతా: రమేష్



**తొలివెలుగు, చిన్నగూడూరు:** చిన్నగూడూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బత్యం రమేష్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుల ఫోరం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బత్యం రమేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మండల సర్పంచులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ మండల సమగ్రాభివృద్ధికి శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ గునిగంటి కమలాకర్, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ హెచ్ఎం దావూద్ జ్ఞాపకార్థం విద్యార్థులకు గొడుగుల పంపిణీ


- సేవ ద్వారానే నిజమైన ఆత్మసంతృప్తి: ఎంఈఓ రవికుమార్
- చిన్నగూడూరు ఎంపీపీఎస్ పాఠశాలలో ఉచిత పంపిణీ



**తొలివెలుగు, చిన్నగూడూరు:** ఎంత ధనం సంపాదించినా రాని ఆత్మసంతృప్తి నిరుపేదలకు చేసే సేవ ద్వారా మాత్రమే లభిస్తుందని మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం మాజీ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దివంగత దావూద్ సార్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు రెహమాన్ (జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు), అబ్దుల్ కుదుస్ సౌజన్యంతో విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం లలిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈఓ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో దావూద్ సార్ ఈ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తూ విద్యాభివృద్ధికి, పాఠశాల ప్రగతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. చిన్నగూడూరు ఉన్నత పాఠశాల నేడు ఈ స్థాయిలో ఉందంటే నాడు ఆయన వేసిన బలమైన పునాదే కారణమన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ విద్యార్థులకు ఉపయోగపడేలా గొడుగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు రెహమాన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అబ్దుల్ కుదుస్ మిత్రబృందం పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు పూర్వ విద్యార్థుల పురస్కారాలు




- ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలు: విశ్రాంత ఎంఈఓ కృష్ణమూర్తి
- చౌటుప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో నగదు పారితోషికాల అందజేత
- ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలం: విశ్రాంత ఎంఈఓ ఎం.ఎస్. కృష్ణమూర్తి

**తొలివెలుగు, చౌటుప్పల్:** విద్యార్థి దశలో ఏకాగ్రత, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విశ్రాంత మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఎం.ఎస్. కృష్ణమూర్తి అన్నారు. చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 1978–79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సౌజన్యంతో 2025–26 విద్యా సంవత్సరంలో 9, 10 తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలు, జ్ఞాపికలతో కూడిన ప్రతిభా పురస్కారాలను అందజేశారు. పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, గురువుల పట్ల గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.డి. సమ్రీన్‌కు 'సిద్ధార్థి పురస్కారం', ఆంగ్లంలో అత్యధిక మార్కులు సాధించిన ఎ. మణిసాయి, ఎం.డి. ఇర్ఫాన్ బాబాలకు 'శ్రీ విద్యా పురస్కారం', 9వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి. చరణ్ కుమార్‌కు 'శ్రీ బడుగు రామస్వామి-కమలమ్మ విజ్ఞాన వికాస పురస్కారం' ప్రదానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, కళ్లెం అంజిరెడ్డి, చింతల కరుణాకర్ రెడ్డి, కర్నాటి సత్యనారాయణ, బొబ్బిళ్ల వెంకటేశ్వర కుమార్, అంబటి ప్రమీల, లలితతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాతికేళ్ల తర్వాత... మళ్లీ చిన్ననాటి లోకంలోకి

- ఏవీఎం పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం
- వీరమణి టీచర్‌కు ఘన సన్మానం
- చిన్ననాటి జ్ఞాపకాల నెమరువేత



**తొలివెలుగు, రామన్నపేట:** మండల కేంద్రంలోని ఏ.వీ.ఎం ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ సందర్భంగా సోమవారం అమృతవనంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాతికేళ్ల తర్వాత ఒకేచోట కలిసిన సహపాఠులు ఆనందోత్సాహాల మధ్య చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ స్వర్గీయ నాగేందర్ సతీమణి వీరమణి టీచర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సేవలను స్మరించుకుంటూ వీరమణి టీచర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. దాదాపు పాతికేళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ విశేషాలను పంచుకున్నారు. ప్రతీ ఏటా ఇలాగే కలుసుకుని స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల మల్లేష్, లవణం రవి, మోటే నరసింహ, కాడే రాజేందర్, ఆకవరపు భాను, ఈతపుల ఉదయ్, లగ్గొని మహేష్, శ్రావణి, స్వప్న, సరస్వతి, విజయలక్ష్మి, బండ లింగస్వామి, ప్రవీణ్, కొండ మల్లేష్, పురుషోత్తం రెడ్డి, ఐలమ్మ, అరుణ, చక్రపాణి, నదీమ్, గోరిగె రవి, రావిటి పరమేష్, అంబంటి రవి, లావణ్య, రజిత, రేణుక, రజిని తదితరులు పాల్గొన్నారు.

# సహాయం చేయడానికి సరిహద్దులు ఉండవు

- కోమటిరెడ్డి సోదరుల సేవాభావాన్ని ప్రశ్నించడం సరికాదు
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తుల నవీన్ కుమార్



**తొలివెలుగు, రామన్నపేట:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి, సహాయం అందించడానికి ఎలాంటి సరిహద్దులు ఉండవని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తుల నవీన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా నిలవడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పార్టీలు, కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే కోమటిరెడ్డి సోదరుల ప్రత్యేకత అని ఆయన కొనియాడారు. "నా నియోజకవర్గంలో నీకేం పని" అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. సామెల్‌కు కాంగ్రెస్ టికెట్ ఇప్పించి గెలిపించడంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, గతంలో చిరుమర్తి లింగయ్యకు కూడా ఇలాగే అవకాశం కల్పించారని గుర్తుచేశారు. వారి సహకారంతో రాజకీయంగా ఎదిగిన వారు ఇప్పుడు అదే నాయకులను విమర్శించడం తగదని హితవు పలికారు. నాయకులు గతాన్ని గుర్తుపెట్టుకుని మాట్లాడాలని, విమర్శలు మాని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.

# కేకే కమిటీ పేరుతో కాలయాపన వద్దు

- ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులివ్వాలి
- ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య డిమాండ్

**తొలివెలుగు, రామన్నపేట:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నామని... అయితే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా గ్రామాల వారీగా ప్రత్యక్షంగా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల నెలవారీ పింఛన్, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యమ సమయంలో కేసులు, బైండోవర్లు ఎదుర్కొన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. అమరుల కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు గంధ మల్ల వెంకటేశం, రెబ్బాసు రాములు, గడ్డం యాదగిరి, గంగాపురం యాదయ్య, డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, నోముల శంకర్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఇమామ్, మద్దెగల్ల నరసింహ, క్రైరం కొండ సంతోష్, ఎర్ర రమేష్ గౌడ్, పెండం రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..



# రహదారి విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ -మియాపూర్, బహదూర్‌పల్లి- మియాపూర్ రహదారి విస్తరణ పనులను సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గత దశాబ్ధకాలంగా అటవీశాఖ అనుమతులు లభించక విస్తరణ పనులు నిలిచిపోయాయని, ఇటీవల క్లియరెన్స్ రావడంతో రూ.270కోట్ల వ్యయంతో రహదారి విస్తరణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గనుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి, సీఎంసీ కమిషనర్ సృజన, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్‌కుమార్, దుండిగల్ డీసీ డా.ఎస్.వెంకట మణికరణ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక వసతులు విస్తరించాలి

**మంత్రి రాజనర్సింహను కోరిన ఎమ్మెల్యేలు**



హైదరాబాద్, జూలై 27 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు మౌలిక వసతులను విస్తరించాలని ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, వెడ్మబొజ్జు, పాయల్ శంకర్, డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబుదఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసుపత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని వైద్య విభాగాలను బలోపేతం చేయాలని సూచించారు.

# గాంధీభవన్‌కు తుంగతుర్తి పంచాయితీ



**సామేల్‌కు వ్యతిరేకంగా ఎంపీ చామల వర్గం ఆందోళన**

**ఎమ్మెల్యేపై చర్యలకు డిమాండ్**

అధికార పార్టీలోని తుం గతుర్తి పంచాయితీ గాంధీభవన్‌కు చే రింది. ఎమ్మెల్యే సామేల్.. తన నియోజకవర్గంలో ఇతరులు జోక్యం చేసుకుంటున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చే శారు. దీనిపై ప్రత్యర్థి వర్గం కూడా ప్రతిస్పందించింది. వారం రోజులుగా ఆరోపణలు, ప్రత్యారోపణలు క్షేత్రస్థాయిలో జరుగుతుండగా, తాజాగా సో మవారం ఈ వివాదం గాంధీభవన్‌కు చేరింది. సామేల్‌కు వ్యతిరేకంగా తిరుమలగిరి మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీభవన్‌లో ఆందోళన చేశారు. రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా స్థానికంగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసినందుకు తిరుమలగిరి మండల నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపిస్తూ సామేల్‌కు వ్యతిరేకంగా ఎంపీ చామల మద్దతుదారులు నినాదాలు చే శారు. సామేల్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. సొంతపార్టీ నేతలను కులం పేరుతో విమర్శి స్తూ పార్టీకి నష్టం కలిగిస్తున్న సామేల్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మీనాక్షీనటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌ను డిమాండ్ చేశారు.

# విద్యాసంస్కరణల్లో కేంద్రం విఫలం

**ప్రశ్నపత్రాల లీకేజీలపై రాధాకృష్ణన్ కమిటీ నివేదిక ఇప్పటికీ అతీగతీ లేదు**

**కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది**

**కాళేశ్వరంపై ప్రభుత్వం అసత్య ప్రచారం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

**ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్**



విద్యావ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంలో కేంద్రం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో విద్యాసంసరణలు, ప్రశ్నపత్రాల లీకేజీలపై గతంలో నియమించిన రాధాకృష్ణన్ కమిటీ నివేదిక ఏమైందో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ వెల్లడించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఘోరమైన వైఫల్యాల వల్లే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత వల్లే అనేక ప్రాజెక్టులు చేజారిపోతున్నాయని విరుచుకుపడ్డారు. సోమవారం ఢిల్లీలో అక్కడి మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. దేశంలో విద్యాసంసరణలు, రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు, రైల్వే ప్రాజెక్టులు, ఐటీ, సెమీకండక్టర్ల పెట్టుబడులు తదితర పలు కీలక అంశాలపై మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టారు.ాశీశ్రీ్‌ఙఅఎం

## రైల్వే ప్రాజెక్టులు నిలిచిపోయాయి

కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ కృషితో మంజూరైన కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే మార్గం పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేగంగా జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయాయని కేటీఆర్ విమర్శించారు. ఈ రైల్వేమార్గాన్ని విద్యుదీకరణ సహా మిడ్‌మానేరు వద్ద రైల్వే కమ్ రోడ్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్ వంటి జిల్లాల్లో ఐటీ టవర్లు నిర్మించి ఐటీని విస్తరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వినియోగించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. దీంతో అనేక కంపెనీలు జిల్లాల నుంచి వెళ్లిపోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ ఉద్యోగాల సంఖ్య తగ్గిందని పేరొన్నారు. ఉద్యోగాలు తగ్గుతున్నాయని చెబుతున్న ప్రభుత్వం యువతకు ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టును పూర్తిచేస్తే ద్వితీయ శ్రేణి నగరాల నుంచే ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీ ఉద్యోగాలు చేసే అవకాశముంటుందని, ఆ దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. పరకాల వంటి చిన్న పట్టణంలోనే ఒక యువ పారిశ్రామికవేత్త 250 ఉద్యోగాలు కల్పించినప్పుడు, జిల్లాకేంద్రాల్లో ప్రభుత్వం ఎందుకు అలాంటి ప్రయత్నాలు చేయడం లేదని ప్రశ్నించారు.ావస్త్రఅంశ్రీ్ఖఅజవ దీతీ్ఞఅఎష్ట్ర

## సైరూట్ విజయం.. తెలంగాణకు గర్వకారణం

సైరూట్ రాకెట్ విజయానంతరం సంస్థ వ్యవస్థాపకులు ఫోన్ చేసి కృతజ్ఞతలు చెప్పడం తన ఆనందం కలిగించిందని కేటీఆర్ చెప్పారు. ఎలాన్ మస్ ఎన్నో సంవత్సరాల ప్రయత్నంలో సాధించలేని సక్సెస్‌ను సైరూట్ తొలి ప్రయత్నంలోనే సాధించిందని, ఇందులో తెలంగాణ యువత కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

## పెట్టుబడులను కేంద్రం అడ్డుకుంటున్నది

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సెమీకండక్టర్ అనుబంధ పరిశ్రమలకు పునాది పడిందని, కానీ రాజకీయ కారణాలతో తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులను కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించిందని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు దావోస్‌లో సిద్ధమైన అమెరికా చిప్ డిజైన్ కంపెనీపై కేంద్ర మంత్రులు ఒత్తిడి తెచ్చి పీఎల్ఐ ప్రోత్సాహకాలు ఇవ్వబోమని హెచ్చరించడంతో ఆ పెట్టుబడి తెలంగాణకు రాకుం డా పోయిందని మండిపడ్డారు. మైక్రాన్, శాంసంగ్, కేన్స్ వంటి కీలక సంస్థలను గుజరాత్‌కు తరలించారని, ఫ్యాబ్, సెమీకండక్టర్ రంగాల్లో రాష్ట్ర వచ్చే ప్రతి పెట్టుబడినీ కేంద్రం అడ్డుకున్నదని ఆరోపించారు.కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోసేందుకు తగిన నీటిమట్టం ఉన్నా, ప్రభుత్వం కావాలనే ఎత్తిపోయడం లేదని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో గ్రౌటింగ్ పూర్తయిన తర్వాత పరిమిత స్థాయిలో నీటిని నిల్వ ఉంచి మూడు పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నదని రిటైర్డ్ ఇంజినీర్లు, ప్రభుత్వ ఇంజినీర్లు స్పష్టంచేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టును రీ డిజైన్ చేయాల్సి వచ్చిందని కేటీఆర్ వివరించారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఆచరణ సాధ్యం కాదని, 16 టీఎంసీల నీటి కోసం వందల కిలోమీటర్ల దూరం తరలించే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. అందుకే 142 టీఎంసీల సామర్థ్యం, తగిన నిల్వ సామర్థ్యం ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టును రూపొందించామని చెప్పారు.

## బీజేపీ-కాంగ్రెస్ కుమ్మకు

ఢిల్లీలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని, అర్ధరాత్రి కాంగ్రెస్, బీజేపీ నేతలతో రహస్యంగా సమావేశమవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# ఐఐటీ విద్యార్థికి రామన్న గిఫ్ట్




బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా విద్యార్థులకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఐఐటీ వారణాసిలో సీటు సాధించిన సిరిసిల్ల విద్యార్థి గడదాస్ అభినవ్ తన తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ-శ్రీలతతో సోమవారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా అభినవ్‌ను కేటీఆర్ శాలువాతో ఘనంగా సతరించి ల్యాప్‌టాప్‌ను గిఫ్ట్ స్మైల్ కింద అందజేశారు. కళాశాల ఫీజు కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. చకగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. తమ కుమారుడి విద్యాభివృద్ధికి అండగా నిలిచిన కేటీఆర్‌కు అభినవ్ తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగస్టు తొలివారంలో రాష్ట్రమంతటా ఈహెచ్ఎస్





ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్) ప్రస్తుతానికి రాష్ట్రమంతటా అమలు కావడం లేదని ఈహెచ్ఎస్ ట్రస్టు సీఈవో ప్రకటనలో తెలిపారు. ఆగస్టు మొదటి వారంలో రాష్ట్రమంతటా ఈహెచ్ఎస్ స్కీమ్ అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ఇప్పటి వరకు 17 జిల్లాల్లో 153 నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో ఈ పథకం అమలవుతున్నట్టు తెలిపారు. 437 మంది 1.14కోట్ల విలువైన చికిత్సలు పొందారని వెల్లడించారు.

# ఆర్డీఎస్‌పై ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికను ఆమోదించండి

**ఆధునికీకరణ పనులు చేపట్టండి**

**తుంగభద్ర జలాలపై హైపవర్ కమిటీ భేటీలో తెలంగాణ విజ్ఞప్తి**

రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఆనికట్‌కు సంబంధించి నిపుణుల కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించడంతోపాటు, వాటిని తక్షణం అమలు చేయాలని తెలంగాణ సర్కార్ కోరింది. తుంగభద్ర జలాలపై ఏర్పాటుచేసిన హైపవర్ కమిటీకి విన్నవించింది. తుంగభద్ర జలాల నీటి వినియోగం, బేసిన్ రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలు, సమస్యల పరిష్కారం కోసం కేంద్రం ఇటీవలనే తొమ్మిది మందితో హైపర్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ చైర్మన్, సీడబ్ల్యూ సీ చీఫ్ ఇంజినీర్ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తొలిసారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో తుంగభద్ర రిజర్వాయర్‌లో పూడిక స్థాయి, తద్వారా తగ్గిన నీటినిల్వ సామర్థ్యం, సాగు, తాగునీరు, జలవిద్యుత్తు ఉత్పత్తిపై పడే ప్రభావం, పూడిక తొలగింపు సాంకేతిక, ఆర్థిక అంశాలు, నివారణ మార్గా లు, నావలి రిజర్వాయర్ నిర్మాణ ఆవశ్యకత, దిగువ రాష్ట్రాల నీటి వాటాకు కలిగే నష్టం, ఆర్డీఎస్ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ అధికారులు ఆర్డీఎస్‌కు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించా రు. ఆర్డీఎస్ ఆనికట్‌కు సంబంధించి గతంలో నియమించిన నిపుణులు కమిటీ పలు సూచనలు చేసిందని, ఆధునికీకరణ పనులకు సైతం మార్గదర్శకాలు జారీ చేసిందని గుర్తుచేశారు. ఆ కమిటీ నివేదికను హైపవర్ కమిటీ ఆమోదించడంతోపాటు, వాటిని అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. హైపవర్ కమిటీ భేటీలో తుంగభద్ర జలాశయంలో పూడిక సమస్యపై కూడా చర్చించారు. దీనిపై 15 రోజుల్లోగా పూర్తి అభిప్రాయాలు వెల్లడిస్తామని తెలిపారు. భేటీలో తెలంగాణ నుంచి ఈఎన్సీ రమేశ్‌బాబు, ఇంటర్‌స్టేట్ అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.



# బిజినెస్

## ఉద్యోగాలు ఊడుతాయంటే ఏఐ విజయం ఎవరికి కావాలి : సత్య నాదెళ్ల

కృత్రిమ మేధ (ూతీఅటఱఎఱుఱశ్రీ ×శ్రీవశ్రీశ్రీఱస్త్రవఅషవ) పై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ (వీఱషతీశంశీట జజుూ) సత్యనాదెళ్ల (ూఎఱ్‌ు చీఱసవశ్రీశ్రీఱ్ష) అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐవల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారని, మరోవైపు అదే టెక్నాలజీ (Technology) ని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలే పోతాయంటే ఏఐ విజయాన్ని ఎవరు కోరుకుంటారని ప్రశ్నించారు. ఏఐ రంగం గురించి మాట్లాడుతున్న తీరువల్లే ప్రజల విశ్వాసం దెబ్బతిన్నదని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రజల్లో బలపడిందని, అందుకే ఏఐపై అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. కాలేజీల్లో ఏఐ గురించి మాట్లాడితే వ్యతిరేక స్పందన రావడం కూడా ఈ పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ఏఐవల్ల సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలు కనిపించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల సూచించారు. ఉదాహరణకు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఉపాధి, పన్ను ఆదాయం, పాఠశాలలు, మౌలిక వసతుల వంటి రంగాలకు ఎలా మేలు జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాదెళ్ల అన్నారు. ఏఐ మనుషుల ఉద్యోగాలను లాక్కోవడానికి కాకుండా కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏయే కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయో గుర్తించడం, వాటికి తగిన వేతనాలు నిర్ణయించడంలో కూడా ఏఐ కీలకపాత్ర పోషించగలదని తెలిపారు



## దేశంలో త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ.. ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

దేశంలో త్వరలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్స్ (ూశ్రీఱర్‌అఱ శీతీ ూశీశ్రీఎవతీ జబతీతీవఅషఎ చీశీవం) అందుబాటులోకి రానున్నాయి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం (ఖఅఱశీఅ +శీఙ) కీలక ముందడుగు వేసింది. రూ.10, రూ.20 విలువ కలిగిన ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షిద్దామని భారత రిజర్వ్ బ్యాంక్ (=దీ×) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి (ఖఅఱశీఅ ఖీఱఅఱుఎవ వీఱఅఱర్‌వతీ) పంకజ్ చౌదరి (ూఅఱుఎ జష్త్రశీబఎష్ఠుతీఎ) సోమవారం లోక్‌సభ (ూశీని ుఎష్ఠు) లో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ.10, రూ.20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే వీటిని దేశవ్యాప్తంగా విస్తృతస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దుచేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టంచేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని,




ఇవి సులభంగా పాడవవని ఆర్బీఐ పేర్కొన్నది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగంవల్ల ముద్రణ, నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## గుడ్ న్యూస్ చెప్పిన ఇండియన్ ఆయిల్.. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్ డెలివరీ

ఎల్పీజీ (ూూ+) వినియోగదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (×ూజూ) కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ (×అఱుఅవ ఔఞూూ×ఱు చీూఔ)' పేరుతో తేలికైన 10 కిలోల కాంపోజిట్ గ్యాస్ సిలిండర్ (+ఘం జఎశ్రీఱఅఎవతీ) ను ప్రవేశపెట్టడంతోపాటు బుక్ చేసిన నాలుగు గంటల్లోనే ఇంటికే డెలివరీ చేసే సేవను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సేవను ఎంపిక చేసిన నాలుగు నగరాల్లో ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. సంప్రదాయ ఉక్కు సిలిండర్లతో పోలిస్తే కొత్త 10 కిలోల కాంపోజిట్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటుంది. దాంతో దాన్ని మోయడం, తరలించడం, వినియోగించడం మరింత సులభమవుతుందని ఇండియన్ ఆయిల్ తెలిపింది. గృహ వినియోగంతోపాటు చిన్న వ్యాపార అవసరాలకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నది. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్‌ను ఇంటికే అందించేలా కొత్త సేవను రూపొందించింది. ఈ సేవలో వినియోగదారులకు మరికొన్ని సౌకర్యాలు కూడా కల్పించారు. తమకు అనుకూలమైన డెలివరీ సమయాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. డిజిటల్ విధానంలో సులభంగా బుక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. దాంతో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పుణే, గురుగ్రామ్, ఇండోర్, కోయంబత్తూరు నగరాల్లో ఈ కొత్త సేవ అందుబాటులో ఉంది. వినియోగదారుల స్పందనను బట్టి త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు ఇండియన్ ఆయిల్ వెల్లడించింది. అలాగే 5 కిలోల ఇండేన్ చోటూ



సిలిండర్‌కు కూడా నాలుగు గంటల్లో డెలివరీ సేవను విస్తరించింది. చిన్న కుటుంబాలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఎక్కువగా వినియోగించే ఈ సిలిండర్‌ను కూడా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంది.

# స్పోర్ట్స్






## అదరగొడుతున్న యువ బాక్సర్లు.. క్వార్టర్ ఫైనల్లో అంకుశ్, సచిన్..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్లు చెలరేగుతున్నారు. సూపర్ పంచ్‌లతో ప్రత్యర్థులను ఓడిస్తున్న అంకుశ్(ూఅఎబంష్త్ర), సచిన్ సివాచ్(ూఎష్త్రఅ ూఅఱుఎష్త్ర)లు పతక వేటలో దూసుకెళ్తున్నారు. పురుషుల 80 కిలోల విభాగంలో అంకుశ్ క్వార్టర్ ఫైనల్ చేరగా.. 60 కిలోల ఇంగ్లండ్ బాక్సర్‌ను చిత్తు చేసిన సచిన్ సైతం క్వార్టర్స్ బెర్తు సాధించాడు. దాంతో, వీరిద్దరూ మరో బౌట్ గెలిచారంటే కనీసం కాంస్యం సొంతమవుతుంది.అయితే.. వీరు మాత్రం పసిడి పతకమే తమ లక్ష్యమంటున్నారు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 80 కిలోల విభాగంలో అంకుశ్‌లు క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టారు. సోమవారం జరిగిన 16వ రౌండ్ ఇంగ్లండ్ బాక్సర్ విలియం హెవిట్‌ను సచిన్ చిత్తు చేశాడు. ప్రత్యర్థిపై పంచ్‌లతో విరుచుకుపడిన సచిన్ స్వర్ణం గెలవడమే తన లక్ష్యం అంటున్నాడు.

## జింబాబ్వే పర్యటనలో కోచ్‌గా లక్ష్మణ్ హిట్.. గంభీర్‌పై వేటు తప్పదా..!

ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం భారత జట్టు(Team India) గాడీలో పడేనా? అనే ప్రశ్నలకు జింబాబ్వే పర్యటనతో జవాబు దొరికింది. వరసగా రెండు సిరీస్‌లో కోల్పోయిన బాధను దిగమింగుతూ శ్రేయాస్ అయ్యర్ (ూష్త్రతీవఎఱం ×ఎవతీ) సేన.. ఆఫ్రికా జట్టును క్లీన్‌స్వీప్ చేసింది. వారం క్రితం చేజారిన నంబర్ 1 ర్యాంకును కైవసం చేసుకుంది టీమిండియా. అలాఅనీ ఈ క్రెడిట్ అంతా హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌ది కాదు. అప్పుడప్పుడు టీ20 జట్టుకు కోచ్‌గా వ్యవహరించే వీవీఎస్ లక్ష్మణ్(ఎూ ూఱుఎఱఎఱ) హయాంలో అయ్యర్ సేన సిరీస్‌ను 3-0తో గెలిచింది. దాంతో.. ఈ ఫార్మాట్‌లో లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగిస్తారా? అనే చర్చ మొదలైంది. టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టుకు వైట్‌వాష్ అవమానం ఎదురైంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మార్గనిర్దేశం చేసినా కుర్రాళ్లతో నిండిన జట్టు పరిస్థితులను అర్థం చేసుకోలేక.. నిలకడను ప్రదర్శించలేక సిరీస్‌లు కోల్పోయింది. ఫలితంగా.. గౌతీని టీ20 కోచ్‌గా తప్పించాలని, మళ్లీ సూర్యకుమార్ యాదవ్‌కే పగ్గాలు అప్పగించాలని డిమాండ్లు వచ్చాయి. అయితే.. వారంలోనే పరిస్థితి మారిపోయింది. వరసగా రెండు సిరీస్‌లు, నంబర్ 1 ర్యాంక్ కోల్పోయిన టీమిండియా మూడు మ్యాచుల సిరీస్‌లో 3-0తో జింబాబ్వేను చిత్తు చేసింది. కెప్టెన్ అయ్యరే అయినప్పటికీ కోచ్ మాత్రం వీవీఎస్ లక్ష్మణ్. మూడో టీ20లో జింబాబ్వేపై 35 పరుగుల విజయం అనంతరం కెప్టెన్ అయ్యర్ డ్రెస్సింగ్




రూమ్‌లో లక్ష్మణ్‌పై ప్రశంసలు కురిపించాడు. 'మేము ఏ పొరపాట్లు చేయలేదు. క్యాచ్‌లు వదలేయడం చాలా వరకూ తగ్గింది. సిరీస్ క్లీన్‌స్వీప్ చేయడంలో సహాయక సిబ్బందితో కలిపి జట్టులోని ప్రతిఒక్కరూ ఎంతో కృషి చేశారు. మమ్మల్ని ఎంతగానో ప్రేరేపించినందుకు, మాలో స్ఫూర్తి నింపినందుకు లక్ష్మణ్ సర్‌కు ధన్యవాదాలు. మైదానంలో దిగిన ప్రతిసారి వంద శాతం పోరాడాలని మీరు చెప్పారు. అందుకు మీకు కృతజ్ఞతలు' అని అయ్యర్ పేర్కొన్నాడు. భారత టీ20 కోచ్‌గా లక్ష్మణ్ విజయవంతమవుతున్నాడు. ఇదివరకు శ్రీలంక పర్యటనలోనూ లక్ష్మణ్ జట్టును విజేతగా నిలిపాడు. దాంతో.. అతడికే టీ20 కోచింగ్ బాధ్యతలు ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అంతేకాదు 2027 వన్డే ప్రపంచకప్‌తో హెడ్‌కోచ్‌గా గంభీర్ కాంట్రాక్ట్ ముగియనుంది. దాంతో.. తదుపరి టీమిండియా కోచ్‌గా లక్ష్మణ్‌ను నియమించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. ఈ మాజీ సొగసరి ఆటగాడు మాత్రం అందుకు సిద్ధంగా లేనని చెబుతున్నాడు. గౌతం గంభీర్, సీనియర్ కోచింగ్ సిబ్బంది అందుబాటులో లేనప్పుడు నేను కోచ్‌గా ఉంటానంతే అని లక్ష్మణ్ వెల్లడించాడు.

## పట్టువదలని జ్ఞానేశ్వరి.. వెయిట్‌లిఫ్టింగ్‌లో రజతంతో మురిసిందిలా..!

కామన్వెల్త్ క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టర్ వెయిట్‌లిఫ్టర్లు పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే మీరాబాయి చాను, రిషికాంత సింగ్, రాజా ముత్తుపాండీలు మెడల్స్ సాధించగా.. జ్ఞానేశ్వరీ యాదవ్ (జీఱుఅవంష్త్రఱుతీఱ ఘఱుఱజ) దేశానికి వెండి పతకం అందించింది. 53 కిలోల విభాగంలో జ్ఞానేశ్వరి ఈ మెడల్ సాధించింది. సోమవారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో నైజీరియా లిఫ్టర్‌కు దాదాపు సరిసమానంగా బరువులెత్తిన ఆమె రెండో స్థానంతో సరిపెట్టుకుంది. గ్లాస్గోలో భారత వెయిట్‌లిఫ్టర్లు అద్భుత ప్రదర్శనతో పతకాలు కొల్లగొడుతున్నారు. ఇప్పటికే ఈ విభాగంలో మూడు మెడల్స్ రాగా.. సోమవారం జ్ఞానేశ్వరీ యాదవ్ వెండి వెలుగులు విరజిమ్మింది. 53 కిలోల కేటగిరీలో పోటీపడిన తను.. తొలి ప్రయత్నంలో జ్ఞానేశ్వరి యాదవ్ 82 కిలోలు ఎత్తింది. మూడో ప్రయత్నంలో 85, మూడోసారి 88 కిలోలతో రికార్డు నెలకొల్పింది. అయితే.. కాసేపటికే నైజీరియా లిఫ్టర్ ఒనొమె ఒమొలోలా దిదిహ్ ఏకంగా 90 కిలోలు ఎత్తి ఆధిక్యంలో నిలిచింది. స్నాచ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచిన భారత లిఫ్టర్.. పసిడికి గట్టిపోటీనిచ్చింది. అనంతరం కీలకమైన జెర్క్ అండ్ స్నాచ్ విభాగంలో ఆమె 103 కిలోలు లిఫ్ట్ చేసింది. ప్రత్యర్థి ఒనొమె కూడా 105 కిలోలు ఎత్తడంతో పోటీ రసవత్తరంగా మారింది. ఇక రెండోసారి జ్ఞానేశ్వరి 107 కిలోలు ఎత్తింది. చివరి అటెంప్ట్‌లో ఇద్దరూ 111 కిలోలతో అందర్నీ ఆశ్చర్యపరిచారు. మొత్తంగా 199 కిలోల బరువులుఎత్తిన జ్ఞానేశ్వరి రెండో స్థానంలో నిలిచి రజతంతో యావత్ దేశం గర్వపడేలా చేసింది.

